ప్రకాశం జిల్లా తేది:07.10.2022

**మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు మరియు రిటైర్డ్ పోలీసు సిబ్బంది సంక్షేమానికి సదా కృషి చేస్తాం:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు *IPS*.**

పోలీసు సంక్షేమ దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ కరోనా విధులు నిర్వహిస్తూ, వివిధ కారణాలచే మరణించిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు మరియు రిటైర్డ్ అయిన పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమం కొరకు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు సమావేశం నిర్వహించినారు.

ఈ సమావేశంలో ఎస్పీ గారు ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో ఎస్పీ గారు మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు, వారికి రావాల్సిన ఎక్స్ గ్రేషియా, పెన్షన్, భద్రత, APGLI, ఇన్సురెన్స్, విడో ఫండ్, GPF, కార్పస్ ఫండ్, ప్రమాద భీమా మరియు మొదలైన బెనిఫిట్స్ గురించి ఎస్పీ గారు స్వయంగా అడిగితెలుసుకున్నారు. అలాగే మరణించిన పోలీస్ పిల్లల చదువులు మరియు ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పినారు.

అనంతరం ఎస్పీ గారు రిటైర్డ్ అయిన పోలీస్ సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి చెందవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు త్వరితగతిన అందేలా చూస్తామని, వారి పెండింగ్ ఫైల్స్ గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబందిత డిపిఓ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రిటైర్డ్ పోలీస్ సిబ్బందికి వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఎస్పీ గారు పలు సలహాలు సూచించారు.

పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీసు కుటుంబమని, మీకు ఎల్లవేళల ప్రకాశం పోలీసులు బాసటగా ఉంటారని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజాసేవకై అంకితమై ఉద్యోగ నిర్వహణ చేసి రిటైర్మెంట్ పొందిన సిబ్బందిని మరియు వారి కుటుంబ సభ్యులను కలుసుకోవడం ఎంతో ఆనందదాయకమని, వారి యొక్క సేవలను పోలీసు వ్యవస్థ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. ప్రభుత్వం తరుపున రావలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామని, కారుణ్య నియామకాలు పొందని కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలుసుకొని, వారికి త్వరితగతిన కారుణ్య నియామకం పొందే విధంగా చూస్తామని, పోలీస్ కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చిన తనను నేరుగా కలవచ్చునని ఎస్పీ గారు తెలియచేసినారు.

విధులు నిర్వహిస్తూ మరణించిన పలువురు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులైన *CH*.వర కుమారికి ఇన్సిడెంటల్ ఛార్జ్ రూ.*25,000* చెక్కు, బి.ఆశ జ్యోతి, యం.కళ్యాణి లకు విడో ఫండ్ రూ.*50,000* మరియు ఇన్సిడెంటల్ ఛార్జ్ రూ.*25,000* చెక్కులను జిల్లా ఎస్పీ గారు అందచేశారు.

ఈ కార్యక్రమంలో *ASP (అడ్మిన్)* కె.నాగేశ్వర రావు, *DSB DSP* బి.మరియాదాసు గారు, *AO* శ్రీమతి యం.సులోచన గారు, వెల్ఫేర్ ఆర్ఐ హరి బాబు, *DPO* సూపరింటెండెంట్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.








PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE







